

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 23, సెప్టెంబర్ 2025 పేజీలు - 8



# 'స్థానిక'.... కదలిక !

- నేడో, రేపు రిజర్వేషన్లు కొలిక్కి వస్తుందని అంచనాలు
- ఈ నెలాఖరులో నోటిఫికేషన్ వచ్చే అవకాశం
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం
- నేతల్లో చిగురిస్తున్న ఆశలు
- గ్రామ, మండలాల వారిగా సమావేశాలు

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

దసరాకు ముందే స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలు కానుంది. ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాల్సిందిగా ఇప్పటికే ప్రభుత్వం నుంచి జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాల అందడం, ఆ మేరకు వార్డు, గ్రామ, మండల స్థాయి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్‌లను రెడీ చేసి ఉండాలని ఆదేశించినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకు సంబంధించిన జీవో వెలువడిన వెంటనే ఇచ్చిన రిపోర్టు ఆధారంగా వార్డులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఒకటి రెండు రోజుల్లో బీసీ రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చే అవకాశం ఉండటం నిరాఖరులోగా ఎప్పుడైనా నోటిఫికేషన్ వెలబడే ఛాన్స్ ఉండడంతో ఇప్పటివరకు స్తబ్దగా ఉన్న ఆశావాహుల్లో మళ్లీ చర్చ మొదలైంది. ఉమ్మడి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంపీటీసీలు 718, 71 జెడ్పి టిసి స్థానాలకు మొదటి దశలో ఎన్నికలు జరగనున్నాయి. తదుపరి వార్డు మెంబర్లు, సర్పంచుల సర్పంచుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితాలను పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో వెల్లడించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పరంగా ప్రకటించనున్నట్లు తెలిసింది. ఈ వారంలో లేదా దసరా సెలవుల్లో కానీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాము అని అధికార యంత్రాంగం పేర్కొంది. ఓటర్ల జాబితా తయారీలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా పక్కగా రూపొందిస్తున్నాము అని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించి అప్పటికప్పుడే పరిష్కారం చేస్తున్నామని ప్రభుత్వాధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేస్తామని, నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ తర్వాత బ్యాలెట్ పేపర్ల పై అభ్యర్థుల పేర్లు పార్టీ గుర్తులను ముద్రించనున్నట్లు అధికార యంత్రాంగం చెబుతుంది. ఇందుకోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లను, బ్యాలెట్ బాక్సులను సిద్ధంగా జిల్లా యంత్రాంగం పేర్కొంటుంది. ఏదేమైనాప్పటికీ బీసీ 42 శాతం రిజర్వేషన్ల పక్రియను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు తెలంగాణ సర్కార్ యోచిస్తుంది. ఉమ్మడి జిల్లాలో పోటీ చేసే ఆశావాహులు రాజకీయ నాయకుల చుట్టూ హడావుడి చేయడం గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా ఎంపీటీసీ, జెడ్పి టిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల గురించి జోరుగా గ్రామాల్లో చర్చ జరుగుతుంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు సిద్ధంగా ఉన్నట్లు చెప్తున్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు

# జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు కొన్ని శాఖల ద్వారా జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈనెల 23న బుద్ధవనంలో ప్రత్యేకంగా బతుకమ్మ ఉత్సవాలను, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిసిహెచ్ఎస్, యువజన సర్వీసులు, కార్మిక శాఖ, మెప్మా శాఖలు ఎన్జి కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని, 24న వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, హ్యాండ్లూమ్స్, పశుసంవర్ధక శాఖలు, 25న మున్సిపల్, ట్రాన్స్కో, ఫిషరీస్, సంక్షేమ శాఖలు ఆధ్వర్యంలో నిర్వహించాలని, 26న డిఆర్డిఏ, డిపిఓ, సిపిఓ, ఆర్టీసీ, మెప్మా ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 27న అటవీ శాఖ, పోలీసు, ఎక్సైజ్, ఫైర్ ఆర్టీవో, మెప్మా శాఖలు నిర్వహించాలని, 28న రెవెన్యూ, దేవాదాయ, సహకార, పౌరసరఫ రాల, టీఎన్జీవో, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలన్నారు. 29న జిల్లా విద్యాశాఖ, అన్ని ఇంజనీరింగ్ శాఖలు, మెప్మాతో కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 30న బార్ అసోసియేషన్ రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డిఓ బతుకమ్మ ఉత్స వాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ కమిషనర్ ఎన్జీ కళాశాల మైదానంలో లైటింగ్, డయాస్, తాగునీరు, ఇతర ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బుద్ధవనంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్, నందికొండ మున్సిపల్ కమిషనర్, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్, పెద్దఊర తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావుతో కలిసి ప్రజవాణిలో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్న వాటిపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేడు నిర్వహించిన ప్రజావాణిలో భూములకు సంబంధించి 23 ఫిర్యాదులు, డిపిఓకి 7,మున్సిపల్ కమిషనర్ లకి 5,ఎంప్లాయిమెంట్ అధికారికి 5,ఎంపీడీవోలకు 4, ఇతర అధికారులకు 17 ఫిర్యాదులు, మొత్తం 61 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్డీఓ వేణుమాధవ్,డి ఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిసిఓ పద్మ, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అవాస్తవం

8లో

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి

# దుర్గామాతా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లాలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు. బతుకమ్మ సంబరాలలో మహిళలు, యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్‌లపై పోలీస్ శాఖ ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందినీ, ఎవరైనా ఆకతాయిలు ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. జిల్లాలో దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను జిల్లాలో దాదాపు 200 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24/7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేయు సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. దుర్గామాత పూజలకు, సందర్శనానికి వచ్చే ప్రజలకు మహిళలకు, యువతులకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్స్ ఏర్పాటు చేయాలని, మంటపాల దగ్గర విద్యుత్ వైర్లతో ప్రాబ్లం లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, మంటపాల దగ్గర ఏలాంటి అగ్ని ప్రమాదలు జరగకుండా ఫైర్ సేఫ్టీ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాద నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాలు దగ్గర, కాలనీలో నిర్విరామంగా పోలీసు పెట్రోలింగ్, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండపాల దగ్గర వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్తగా, అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించడం జరిగిందని, డిజేలకు ఎలాంటి అనుమతి లేదు అని, చిన్నపాటి లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలకు

మిగతా 2లో

# కోదాడలో పీ.వై.ఎల్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు




ఆలేరు, మేజర్‌న్యూస్ : ప్రగతిశీల యువజన సంఘం (పీ.వై.ఎల్) సెప్టెంబర్ 25, 26 తేదీల్లో కోదాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ యువత అధిక సంఖ్యలో హాజరై తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు, వైద్య రంగ సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాల లోటు వంటి అంశాలను చర్చించారు. ఈ శిక్షణ తరగతులలో పాత, ప్రస్తుత నాయకులు, మార్క్సిస్టు మహోపాధ్యాయులు, వివిధ సామాజిక రంగ ప్రముఖులు యువతకు బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు, శికిలం వెంకటేష్ ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కొలనుపాక గ్రామంలో కుమ్మర సంఘం కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

## – కొత్త కమిటీకి గ్రామస్తుల, మండల నేతల సంపూర్ణ మద్దతు



ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ కమిటీ ఎన్నికలు సువిజయంగా పూర్తయ్యాయి. సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో–కన్వీనర్ కోరుటూరు ఉపేంద్ర, జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కొలనుపాక గ్రామశాఖ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో గ్రామశాఖ అధ్యక్షుడు తేరాల బాల శంకర్, ఉపాధ్యక్షుడు తేరాల సోములు, ప్రధాన కార్యదర్శి తేరాల శంకర్, కోశాధికారి తేరాల సిద్ధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ "మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు, ఇది మన గౌరవం, మన ఐక్యత, మన భవిష్యత్తు, పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు. వారు అందించిన వృత్తి జీవనాధారం మాత్రమే కాకుండా, మన సంస్కృతికి ప్రతీక అని, కాలం మారినా మన విలువలు, మన ఐక్యత ఎప్పటికీ మారకూడదనీ, సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలి అని తెలిపారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్, గంగాధరి శ్రీనివాస్, గంగాధరి పరమేష్, గ్రామ కులస్తులు కొడెపాక నాగరాజ్, తేరాల సంతోష్, తవిటి పాండరి, తేరాల ఇస్తారి, తేరాల మల్లేష్, తేరాల రమేష్, తేరాల సురేష్, తేరాల సాయికిరణ్, ఉప్పునూతల రాజు, తేరాల నరసయ్య, తేరాల సత్తయ్య, తేరాల వీరయ్య, తేరాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఎన్నిక గ్రామంలోని యువత,పెద్దలలో ఏకత్వాన్ని పెంపొందించగా, కుమ్మరి వృత్తి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక దశగా నిలిచింది. గ్రామంలో సంఘ కట్టుబాటు, సామూహిక బాధ్యతల పై మద్దతు పెరుగుతూ భవిష్యత్తులో మరిన్ని సామాజిక, వృత్తిపరమైన కార్యక్రమాలకు దారి చూపనుంది.

# ఎమ్మెల్యే వీరేశంకు వినతిపత్రం అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిన్న కాపర్తి గ్రామంలోని నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూముకి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం సిపిఎం మండల బృందం ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కాపర్తి గ్రామంలో ఇరువై సంవత్సరాల క్రితం పేదల ఇళ్ళ స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమి ఇతర అవసరాలకు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే గ్రామ పంచాయతీ,పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానం, రైతు వేదికల నిర్మాణాలు జరుపడమే కాకుండా ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు అని తెలిపారు.వెంటనే ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, చిన్న కాపర్తి సిపిఎం నాయకులు రూపని ఇద్దయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, ఈరమళ్ళ మణెమ్మ,రుద్రారపు బిక్షం, కోనేటి శివ కుమార్, చుక్క నర్సింహా, బాలరాజు, సాయి, వెంకటయ్య, సుధాకర్, సైదులు, అండాలు పాల్గొన్నారు.

# సాగర్‌హైవే పై పోలీసులు ముమ్మర తనికీలు

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల రిజర్వాయర్ వద్ద సాగర్ హైవే పై పోలీసులు ముమ్మర తనికిలు నిర్వహించారు. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ప్రమాదాలు జరగకుండా తనిఖీలు నిర్వహించినట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. అదే అదే విధంగా ప్రతిరోజు మాల్ వెంకటేశ్వర్ నగర్ తో పాటు గోడకొండ్ల గ్రామం, మండలంలోని ప్రతి గ్రామంలో రాత్రిపూట తమ సిబ్బంది గస్తి నిర్వహిస్తున్నామని, మండలంలోని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ కారు సీటు బెల్టు పెట్టుకోవాలని, బండికి సంబంధించిన ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వారు అన్నారు. అదేవిధంగా ద్విచక్రవాదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఇద్దరు మించి ప్రయాణం చేయవద్దని, లైసెన్స్ కలిగి ఉండాలని, ఆర్ సి తోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కలిగి ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని ఆయన వాహనదారులకు సూచించారు. చింతపల్లి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ దొరికిన వాళ్ళు కోర్టుకు వెళ్లి చాలనలు కట్టాలని ఆయన వాహనదారులకు సూచించారు. మండలంలోని ఏ గ్రామ పంచాయతీ వ్యక్తి అయిన ఎలాంటి సమస్య ఉన్న తమ పోలీస్ స్టేషన్కు వచ్చి నేరుగా కలవచ్చు అని ఆయన అన్నారు.

# చేనేత రుణమాఫీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

## - చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : చేనేత రుణమాఫీనీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని చేనేత కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7వ తేదీన ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిందనీ గుర్తుకు చేశారు. సంవత్సరం గడిచిన ఏ ఒక్క కార్మికునికి రుణ మాఫీ కాలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల అకౌంట్లలో రుణ మాఫీ డబ్బులు జమచేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. చేనేత వృత్తి నడవక అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నమని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత భరోసా కార్మికునికి 18వేలు అనుబంధ కార్మికునికి 6 వేల భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల, కార్యదర్శి సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోక్,మునుగోడు పట్టణ అధ్యక్షుడు చిలుకూరు మధు, కార్యదర్శి కర్నాటి రాజు, పలివెల కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము, మాజీ అధ్యక్షులు సింగం గిరి, సింగం వెంకటేశం పాల్గొన్నారు.

# సంబరాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రి 10 గంటల వరకు స్పీకర్లను బంద్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయరాదని ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరాదని ఎస్పీ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరారు.

# ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

## మండల వైద్యాధికారి శ్రీవాణి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఈనెల 23న ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి శ్రీవాణి తెలిపారు. సోమవారము పురపాలక కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పురపాలక, మండల ప్రజల కోసం స్వస్తి నారి సశక్తు పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య నిపుణులతో స్పెషాలిటీ మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేకంగా స్త్రీలు పిల్లలు, కంటి, జనరల్ సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు 23 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. ప్రజలు వైద్య పరీక్షలకు వచ్చేటప్పుడు కచ్చితంగా ఆధార్ కార్డు తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవితం మీద విరక్తితో ఉరివేసుకుని వ్యక్తి మృతి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : జీవితం మీద విరక్తి చెందిన ఒక వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. సోమవారం పట్టణ ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని చింతబండ కాలనీకి చెందిన రామ్ గురుస్వామి(32) అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ప్రస్తుతం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు.సదరు వ్యక్తి అనారోగ్య కారణాలతో జీవితం మీద విరక్తి చెంది మనస్థాపంతో ఈ నెల 21వ తేదీన రాత్రి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఒక చెట్టుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి చనిపోయినట్లు తెలిపారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కొనసాగుతున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పి హెచ్ సి మెడికల్ అధికారి డాక్టర్ శాలిని ఆధ్వర్యంలో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ జయంత్ అభినందన్ ప్రత్యేక విభాగ క్యాంప్ నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడే సుమారు 155 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, పిఎస్‌సి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనములో బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయండి

## ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ టూరిజం బుద్ధవనంలో ఈనెల 23వ తేదీన అనగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తుంది . దీనిలో భాగంగా సంస్కృతి సాంప్రదాయం అయిన బతుకమ్మ పండుగను పురస్కరిం చుకొని బుద్ధవనంలో నిర్వహించే బతుకమ్మ సంబరాలకు నందికొండ మున్సిపాలి టీలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన బుద్ధవనంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొని తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ పండుగను ప్రపంచస్థాయిలో ప్రచారం కలిగించే విధంగా ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. బుద్ధ వనములో మంగళవారం నిర్వహించే బతుకమ్మ సంబరాలలో పాల్గొనే వారికి నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అంతేకాకుండా బుద్ధ వనములో నిర్వహించే బతుకమ్మ సంబరాలలో పాల్గొని బతుకమ్మలకు న్యాయ నిర్ణేతుల నిర్ణయం మేరకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయనున్నట్లుగా తెలిపారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయ రాములు**

**- మండల అధ్యక్షుడిగా 3వసారి ఏకగ్రీవంగా ఎన్నికైన లక్ష్మణ్ గౌడ్**



రాజపేట, మేజర్‌న్యూస్ : కల్లు గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు గౌడ్ అన్నారు. రాజపేట మండల కేంద్రం ఎన్ కె కన్వెన్షన్ హాల్లో సోమవారం మండల కల్లుగీత కార్మిక సంఘం 6వ మహాసభలను మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొలగాని జయరాములు గౌడ్ మాట్లాడుతూ వృత్తిలో భాగంగా ప్రమాదాలు జరుగుతున్న బతుకుదెరువు కోసం కల్లుగీత కార్మికులు వృత్తిని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గౌడ గీత కార్మికులకు వైన్స్ షాపులలో 25% రిజర్వేషన్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ.12 కోట్ల 8 లక్షల ఎక్స్‌గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాదాల నివారణకు గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కిట్లు అందించాలని, కల్లుగీత కార్మికులకు ఇస్తున్న పెన్షన్ రూ.4వేలకు పెంచాలని, ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల గీత కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా యాదగిరి గౌడ్, అధ్యక్షుడిగా పాండవుల లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహేందర్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్, నెమిల కేదారి గౌడ్, బలరాం గౌడ్, వెంకటయ్య,పాండవుల ప్రభాకర్, వరుణ్ రమేష్ గౌడ్, రంగా నరేష్ గౌడ్, నరసింహులు, ఆంజనేయులు, పాండు, శ్రీనివాస్, వెంకటయ్య, స్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బతుకమ్మ పాట విడుదల

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరుకు చెందిన సినీ గేయ రచయిత, తెలంగాణ ఉత్తమ గీత రచయిత అవార్డు గ్రహీత అభినయ శ్రీనివాస్ రచించిన సంక్షేమ బతుకమ్మ పాటను వరంగల్ లోని వేయి స్తంభాల గుడిలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్నింటిని అభినయ శ్రీనివాస్ పాటలో అద్భుతంగా ఆవిష్కరించారని అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, జూపల్లి కృష్ణారావు, తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మెన్ వెన్నెల గద్దర్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అభినయ శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. అద్భుతమైన సంక్షేమ బతుకమ్మ పాటతో మోత్కూరు ఖ్యాతిని మరింత విస్తృతం చేశారని మోత్కూరు ప్రజాభారతి సంస్థ అధ్యక్షుడు బి.హనుమంతు, డి.అరవిందరాయుడు, గుమిడెల్లి వెంకన్న, అభినయ కళా సమితి ఉపాధ్యక్షులు సతీష్, అభినయ క్రియేషన్స్ ఇంచార్జ్ గుంటి దేవా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమం నిర్వహణ

**ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ కోటిరత్నం**





నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమం ను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లిఖిత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, ఈఎన్టి, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత, టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు, మాతా శిశు సంరక్షణ, స్థానికంగా లభించే పౌష్టికాహార విషయాలను తెలియపరచడం కొరకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సేవలు ఆరోగ్య శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధిదారులకు అందేవిధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్పెషలిస్ట్ డాక్టర్ మానసవీణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

***జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి పరిశీలన..***

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని డాక్టర్ కోటిరత్నం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ వార్డ్ రూమ్‌లో స్లాబ్ క్రింది భాగం కూలిపోయిన ప్రదేశమును పరిశీలిం చారు. ఏఆర్‌వి వ్యాక్సిన్ స్టాక్ గురించి ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి చరణ్ నాయక్, సూపర్ వైజర్ చిన్ని, శైలజ, ఉషారాణి, పుష్ప, సీతారామ్ రెడ్డి,ఆనంద్ గౌడ్, నాగేష్, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన రామోజు నాగచారి (మైత్రి మెడికల్ హాల్) తన పుట్టిన రోజు సందర్భంగా సుమారు 100 మంది నిరుపేదలకు సోమవారం అన్నదానం చేశారు. ప్రతి పుట్టినరోజుకు పేదల ఆకలి తీర్చటం అలవాటన్నారు. మనం ఉన్నన్ని రోజులే ఏమి చేసిన, మన పుట్టుకకి కారణం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రామోజు సుజాత, శ్రీకాంత్, బంధం వెంకన్న, సత్యనారాయణచారి, ఇందిరమ్మ పాల్గొన్నారు.



# ప్రారంభమైన శ్రీ దుర్గాదేవి శరన్న నవరాత్రులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ దుర్గాదేవి శరన్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు విగ్రహ దాత మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు-సంధ్య దంపతులచే పూజా కార్యక్రమాలు చేసి శ్రీ దుర్గాదేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు జీ వెంకటేష్, వి వెన్నెల-రవి, టి నర్సింహ, మాజీ ధర్మకర్తలు యు కృష్ణ-కుసుమ, పాత్రికేయులు ఎస్ రాఘవ రెడ్డి, బి.బాలకృష్ణ, జే రవిందర్, సి తిరుమల రెడ్డి, బత్తుల విప్లవ్, వి.జంగయ్య, యు.శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, యేసు, కేదర్‌నాథ్, ఆలయ పూజారులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ తదితరులు పాల్గోన్నారు.

**నార్కెట్‌పల్లి :** మండల కేంద్రంలోని స్ఫూర్తి కాలేజీ ఆవరణలో ఉన్న శ్రీరేణుక ఎల్లమ్మ



తల్లి కాళీమాత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ స్వామి, అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపెల్లి నరసింహచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సుమారు 150 మంది భవాని మాలధారణ వేసుకోవడం జరిగింది. భక్తులకు బాలత్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వగా, శ్రీసూక్తం పారాయణం, అష్టోత్తరం శతనామావళి పూజ మహానైవేద్యం సమర్పించారు. అంతకుముందు గణపతిపూజ, పుణ్యావచనం, నవగ్రహ పూజ, ప్రధాన కళశం పూజ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుజ రామచంద్రు, గురుజ రాములు, గురుజ క్రాంతి, నడింపల్లి శ్రవణ్‌కుమార్, అలుదాసు శివ, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 75 దరఖాస్తులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ మోహన్ ప్రసాద్, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జీతాలు రాక జీవనం సాగేది ఎలా...?

## ప్రభుత్వాసుపత్రిలో కాంటిజన్స్ వర్కర్స్ ఆవేదన...!

## కరుణించని నాంపల్లి శ్రీనివాస్ ఏజెన్సీ

## నేటికీ ఐడి కార్డ్స్ ఇవ్వకుండా కాలయాపన..!



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వాళ్లంతా దారిద్య్రేఖకు దిగువన నుండి వచ్చిన కుటుంబీకులే. సాధారణంగా ఒక నెల జీతం రాలేదంటేనే కాస్త ఇబ్బందికి గురవుతారు. అదే ఐదు నెలలకు పైగా జీతాలు ఇవ్వలేదంటే ఊహించడానికి కష్టంగా ఉంది కదా.? వివరాల్లోకెళితే నల్గొండకు చెందిన నాంపల్లి శ్రీనివాస్ ఏజెన్సీ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య క్లీనింగ్, వాచ్మెన్, పేషెంట్ కేర్, ఇతర రకాల వాటికోసం 14 మంది కాంటిజన్స్ వర్కర్స్‌ని మూడు సంవత్సరాల క్రితం నియమించారు. ఏజెన్సీ వాళ్ళు ఇచ్చే 13000 చాలీచాలని వేతనంతో క్రింది స్థాయి సిబ్బంది కుటుంబాన్ని నెట్టుకొస్తూ తమకు ఆస్పత్రిలో కేటాయించిన పనులను సమగ్రంగా నిర్వర్తిస్తున్నారు. అసలే అరకోరా జీతం అందులో ఈఎస్ఐ, పిఎఫ్ పేరుతో కొంతమేర కట్ అయిన మిగిలిన 10 వేల రూపాయలు సమయానికి రాక కుటుంబాన్ని ఎలా నెట్టుకు రావాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. నాంపల్లి శ్రీనివాస్ ఏజెన్సీ నిర్వాహకులను జీతాల గురించి ప్రస్తావించగా సరైన సమాధానం చెప్పకుండా నెలలు గడుపుతున్నారని వారు తెలిపారు. నియామకం జరిపిన నాటి నుండి నేటి వరకు కనీసం ఐడి కార్డ్స్ ఇవ్వకుండా పని చేయిస్తున్నట్లు వారు అన్నారు. కొంతమంది నియామక ప్రక్రియలో లక్ష రూపాయలు ముట్ట చెప్పినట్లు వారు తెలిపారు. జీతాలు రావడం లేదన్న సంగతి బయట తెలిస్తే ఉద్యోగం నుంచి తీసేస్తామని బెదిరిస్తున్నట్లు ఆ వర్కర్స్ తెలిపారు. ఏదేమైనా ఒక సంస్థ ద్వారా నియమితులైనప్పుడు ఆ సంస్థ నిర్వాహకులు కిందిస్థాయి సిబ్బందికి సరైన సమయానికి జీతాలు ఇస్తే వారి కళ్ళల్లో బాధ కనిపించదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాంపల్లి శ్రీనివాస్ ఏజెన్సీ స్పందించి పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని పలువురు సూచిస్తున్నారు.

# భువనగిరి బస్టాండ్‌లో స్లీపర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న కాంట్రాక్టర్లు

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. మాయ కృష్ణ

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాప్‌లలో సిపర్లలకు కనీస వేతనము ఇవ్వకుండా 8500 ఇస్తూ వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్న కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. సుమారు పది పదిహేను సంవత్సరాల నుండి ఆర్టీసీలో సీపర్లుగా పని చేస్తూ బస్టాండ్‌ను చెత్తాచెదారం లేకుండా అందంగా తీర్చిదిద్దుతున్న వారికి మాత్రం సరిపోను వేతనాలు లేవు ప్రభుత్వం ఆర్టీసీ యజమాన్యం సీపర్లకు పర్మనెంట్ చేసి వాళ్లను ఆదుకోవాలని ఆయన అన్నారు. వారికి కనీస వేతనము 21000 ఇవ్వాలని అదేవిధంగా వారికి ఈఎస్ఐతో పాటు పర్మినెంట్ చేయాలని అరకొర జీతంతో పస్తులు ఉండే పరిస్థితి పిల్లలను చదివించడంలో వెనుకబడి పోతున్నారు కాంట్రాక్టులు మారుతున్నప్పుడు పిఎఫ్ కట్ అయ్యే డబ్బులను విత్డ్రా చేసుకోవడం వల్ల పెన్షన్కు అనరులుగా అవుతున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టు ఆర్టీసీ యాజమాన్యం వారు వారికి పిఎఫ్ యుఎన్ఏ నెంబర్ ఇచ్చి వాళ్లకు భవిష్యత్తులో పిఎఫ్ నుండి పెన్షన్ వచ్చేలాగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కవిత బుచ్చమ్మ నరసమ్మ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో శ్రీ దేవి శరనవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## యాదగిరి మాసపత్రిక కార్యాలయం ప్రారంభం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, యాదగిరి గుట్టలో సోమవారం భక్తుల సమక్షంలో, ఆలయ అర్చకులు, అధికారుల ఆధ్వర్యంలో పలు విశేష కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేవస్థాన అనుబంధ అలాయమైన శ్రీ శ్రీ శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయములో శ్రీ దేవి శరనవరాత్రి ఉత్సవాల ప్రారంభం. సోమవారం ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉ.11-45 ని.ల నుండి విఘ్నేశ్వర పూజ స్వస్తి వాచనము ఋత్విగ్వరణము అఖండ దీపారాధన, అంకురారోపణము, మండపారాధన, కలశ స్థాపన శ్రీదేవీపూజ, బాలాత్రిపుర సుందరీ దేవి, మూలమంత్ర జప, సప్తశతీ, లలితా పారాయణములు నిర్వహింపబడినవి. ఇట్టి కార్యక్రమములో శ్రీయుత కార్యనిర్వహణాధికారి, అనువంశిక ధర్మకర్త, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. సోమవారం సా"గం6-30 ని.ల నుండి నవావరణ పూజ చతుష్షష్ట్యుపచారయుక్త సహస్రనామార్చన, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము దేవీ త్రికాల పూజలు నిర్వహింపబడును. భక్తుల కోసం స్వీయ సేవా కియోస్క్ యంత్రాల ప్రారంభం. యాత్రికులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో స్వీయ సేవా కియోస్క్ యంత్రాలు సోమవారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్త చే ప్రారంభించబడ్డాయి. ఈ యంత్రాల ద్వారా భక్తులు దర్శన టిక్కెట్లు బుక్ చేసుకోవడం, సేవా టిక్కెట్లు పొందడం, ప్రసాదం కూపన్లు పొందడం, విరాళాలు/హుండీ చెల్లింపులు చేయడం, ఆలయ సమాచారాన్ని తెలుసుకోవడం, మొదలగు సౌకర్యాలను పొందగలరు. వచ్చింది కదా ఈ కియోస్క్‌లను భక్తుల సౌకర్యార్థము ఆలయ అఖండ దీపం ప్రాంగణములో-3, డోనార్ విభాగంలో- 1 , వ్రత మండపంలో -1, చౌల్ట్రీస్ లో- 1 ఏర్పాటు చేయడమైనది. భక్తులు టచ్ స్క్రీన్ ద్వారా సులభంగా ఉపయోగించగలరు. దీని వలన క్యూలలో నిలబడే సమయం తగ్గి, పారదర్శకంగా, వేగంగా సేవలు అందించబడతాయి. అదేవిధంగా, భక్తులు క్యాష్‌లెస్ పేమెంట్ డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా ఇట్టి సౌకర్యం వినియోగిచ్చుకోవచ్చు. యాదగిరి మాస పత్రిక కార్యాలయం ప్రారంభం. నేడు యాదగిరి మాస పత్రిక నూతన కార్యాలయంను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్త రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యాలయం ప్రారంభంతో, పత్రికా ప్రచురణ పనులు, సబ్‌స్క్రిప్షన్ నమోదు, పంపిణీ, ఇతర క్రమబద్ధంగా నిర్వహించబడతాయి. భక్తులు నేరుగా ఈ కార్యాలయాన్ని సంప్రదించి పత్రికను కొనుగోలు, సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ఆలయం, భక్తుల మధ్య మరింత అనుబంధం ఏర్పడి, ఆలయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశేషాలు విస్తృతంగా వ్యాపించేలా చేస్తుంది.

# శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని సోమవారం శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని శివయ్యకు ప్రత్యేక అభిషేకం ,పూజలు, చేసి పూలమాలలతో అలంకరించారు. హారతి, నైవేద్యం సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సైదాపురం మాజీ ఉప సర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు




చిట్యాల, మేజర్‌న్యూస్ : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే వీరేశం దంపతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ దుర్గామాత ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సంతోషం, ఆనందం, శ్రేయస్సు నిండాలని కోరుకుంటూ ప్రజలందరికీ దేవి నవరాత్రుల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు కనకదుర్గా దేవి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, పాలకవర్గ సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు ముత్యాలమ్మగూడెం



కాలనీలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టిచ్చేందుకు ప్రత్యేక అలంకారాలతో కూడిన మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఉత్సవాలను నవరాత్రులు ముగించుకున్న తర్వాత దసరా తెల్లారి ఊరేగింపు ద్వారా శోభయాత్ర నిర్వహించి విజయవాడ కృష్ణా నదిలో ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్, బోయ సురేష్, గండూరి రామకృష్ణ, ఐలాపురం నరేష్, చింతపల్లి ప్రవీణ్ కుమార్, సిలువేరు రిశ్వంత్, గండూరి భాను, బొడ్డుపల్లి ఉపేందర్, బత్తుల రమేష్, గూడ అఖిల్, తీగల శ్రీకాంత్, మావిళ్ళ యాదమ్మ, పిల్లి రవి, గూడ సాయి కిరణ్, తీర్పాల గణేష్, చింతపల్లి మహేష్, కొత్తకొండ అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో దేవి



శరన్నవరాత్రుల మహెూత్సవములు 25వ వార్షికోత్సవములు ఘనంగా నిర్వహించుకుంటున్నాము ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆలయం నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వస్తిశ్రీ విశ్వాసు నామ సంవత్సరం ఆశ్విజ శుద్ధ పాడ్యమి నుండి దశమి అనగా సోమవారం నుండి గురువారం వరకు 22. 9. 2025 నుండి తేదీ 2.10.2025 వరకు యాద్గారి పెల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో వైదిక విధి విధానముగా శ్రీ మహాకాళి శ్రీ మహాలక్ష్మి శ్రీ మహా సరస్వతి త్రిమూర్తిద్మిక శ్రీ దుర్గా నవరాత్రి మహెూత్సవములు భక్తిశ్రద్ధలతో పురస్కారంగా దేవి ప్రేరణలచే జరుపుకోవాలని సంకల్పించినాము యాదగిరిపల్లి గ్రామంలో భక్తులు తొమ్మిది రోజులు పూజాధి కార్యక్రమంలో పాల్గొని మనసా వాచా కర్మణా శ్రీ దుర్గా దేవిని సేవించి తప్పించాల్సిందిగా కోరుచు మన గ్రామంలో పాడిపంట పశువు శిశువులతో ఆయురారోగ్యాలతో ధన కనక వస్తు వాహనాలతో అష్ట ఐశ్వర్యాలతో పులదూగుతూ అమ్మవారి అనుగ్రహంతో జనులందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్త్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి జండా ఆవిష్కరణకు మన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరై జెండాని ఆవిష్కరించి నవరాత్రుల ప్రారంభోత్సవాన్ని చేసినారు ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిళ్ల శీను, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, కంచర్ల రమేష్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి వెంకటరెడ్డి, కంచర్ల పద్మ అప్పన బోయిన వెంకటయ్య గాయం రజిత, బంటు రేణుక పాదుర యాదగిరి రెడ్డి, బంటు దేవర ప్రసాద్ సురేషు బంటు రామచంద్రు శంకర్ చంద్రమౌళి యాదగిరి పాదురి లింగారెడ్డి గార్లపాటి రామచంద్రారెడ్డి వెంకన్న శ్యామ్ శ్రీరామ్ రెడ్డి రమేష్ గుడి అర్చకులు నాగేంద్ర శర్మ మంత్రోచ్ఛనితో నవరాత్రులు ప్రారంభించినారు.

**మునగాల :** మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో



దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు దుర్గమ్మ తల్లి బాలా త్రిపుర సుందరిగా భక్తుల దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

మునగాల మండల కేంద్రంలో సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు



సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని పురవీధులనుండి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తొగరు యాలాద్రి పాల్గొన్నారు. పతాక ఆవిష్కరణ చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.



**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారిని మండపం వద్ద ప్రతిష్టించేందుకు ఊరేగింపుగా భజనలు చేస్తూ, ఉయ్యాలలు ఊగుతూ కోలాటాలు, నృత్యాలు చేస్తూ తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు నవరాత్రులలో మొదటిరోజు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి ప్రతినిధి :** తెలుగు ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ



బతుకమ్మ పండుగ సందర్భంగా లండగుట్ట జంకానాగూడెం సీత నగర్ రామ్ నగర్ కాలనీలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్కల స్వామి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మంచినీటి సౌకర్యం సౌండ్ సిస్టమ్ శానిటేషన్ తదితర ఏర్పాట్లతో పాటు బతుకమ్మ పండుగలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ సంబరాలు అంటేనే కన్నతల్లి తొడ పుట్టిన అక్క చెల్లెళ్లు గుర్తుండేటట్లు జరుపుకునే సంప్రదాయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇట్టబోయిన సబితా గోపాల్ అనిత సుధ మొగ్గలక్ష్మి ఇట్టబోయిన పావని విజయలక్ష్మి కవిత రజని అనిత సుజాత సుగుణమ్మ లక్ష్మి సుమలత సరస్వతి రజని పద్మ లత నర్సమ్మ శ్రావణ్ శ్రీను శినారాయణ పర్వతాలు పాండు వీరేశం విశ్వశ్వర్ రాజు శ్రావణ్ నాగేందర్ సురేష్ తదితరులు మహిళలు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత బస్టాండ్‌లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అన్నెపురెడ్డి నరేష్, గోపాల్ దాస్ సాయి, అన్నెపురెడ్డి సాయి, బైరు యాకు, బైరు సాయి, అఖిల్, టింకు, మత్స్యగిరి, భాను, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ :** దసరా ఉత్సవాల్లో భాగంగా కోదాడలో కనకదుర్గమ్మ విగ్రహాలను పలు చోట్ల అందంగా మండపాలు అలంకరించి ఏర్పాటు చేశారు. దేవి శరన్నవరాత్రులలో మొదటి రోజు సోమవారం పట్టణంలోని కోదండ రామాలయం ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా భక్తులను అలరించారు. తెల్లవారు జాముననే భక్తులు భారీ సంఖ్యలో రామాలయ ఆవరణకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మహిళా భక్తురాలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణ భారతి ట్రస్ట్ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలలో నిర్వాహక కమిటీ పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకట్ నారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, మహంకాళి సత్యనారాయణ, స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని నయానగర్‌లో జ్యోతి అపార్ట్మెంట్ సమీపంలో ఏర్పాటు చేసిన దేవీ మండపంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.



**చింతపల్లి :** దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభ మైనాయి. మాల్ శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. అదేవిధంగా మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. స్వర్ణ కవచాలంకృత పార్వతి దేవిగా అలంకరణ చేశారు. మొదటి రోజు గణపతి పూజ, నవగ్రహారాధన, స్వస్తి పుణ్యా వచనము, ద్వజ రోహణము, కుంకుమార్చన, అనంతరము శ్రీ గణపతి హెూమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఊరే గీత సురేష్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, ఆలయ ధర్మకర్త మద్దెల కృష్ణ, ఆలయ పూజారి శ్రీకాంత్ శర్మ, పాండ్యన్ పంతులు, మహిళలు, స్థానిక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. గోడకొండ్ల రచ్చబండ దగ్గర దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. గోడకండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కాశగోని వరలక్ష్మి యాదయ్య దంపతులు విగ్రహాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ అమ్మవారి దయ వలన ప్రతి సంవత్సరం గత 11 సంవత్సరాల నుంచి విగ్రహాన్ని ఇప్పిస్తున్నట్లు వారు తెలిపారు. గోడకొండ్ల గ్రామ ప్రజలందరూ సుఖంగా, సంతోషంగా ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు వారు తెలిపారు. కురుమేడు, పోలేపల్లి రాంనగర్, తక్కలపెల్లి, ఉమ్మాపురం, మోదుగుల మల్లేపల్లి, పి.కే. మల్లెపెల్లి (వింజమూరు. విష్ణు చారి, సిద్ధాంత్)కురుమ పెల్లి, వెంకటంపేట, చింతపల్లి మండల కేంద్రంలో దుర్గామాతను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సూర్య
www.suryaa.com



# పోచం కన్నయ్యకు మదర్ థెరిస్సా జాతీయ స్ఫూర్తి సేవ పురస్కారం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన పోచం కన్నయ్య సామాజిక సేవ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచినందుకు వసుంధర విజ్ఞాన వికాస మండలి వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో మదర్ థెరిస్సా జాతీయ స్ఫూర్తి సేవ పురస్కారాన్ని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి చేతుల మీదుగా అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా కన్నయ్యను పలువురు అభినందించారు. వైద్యుల మధుకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గూడూరు స్వామి రెడ్డి, కోట్ల విష్ వెంకటేశ్వర్ రెడ్డి, కవి యాకుబ్, పీవీ చంద్రరావు, బింగి నరేందర్, రమాదేవి, పులకర్ణి స్రవంతి, స్వప్న, సోనీ, వెంకట్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : సోమవారం యాద గిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆలయ అధికారులు హుండీ ఆదాయం లెక్కించారు. 34 రోజుల హుండీ ఆదాయం 2 కోట్ల 83,825 రూపాయల నగదు. 65.500 గ్రాముల మిశ్రమ బంగారం, 2కిలోల 800 గ్రాముల మిశ్రమ వెండి సైతం లభించినట్లు తెలియజేశారు. అలాగే పలు దేశాల నగదు సైతం హుండీ లెక్కింపులో ఆలయానికి వచ్చిందని తెలియజేశారు. హుండీ లెక్కింపులో ఆలయ ఈఓ వెంకటరావు, ఆలయ అనువంశిక ధర్మకర నరసింహ మూర్తి,ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొండక్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఈ హుండీ లెక్కింపు చేపట్టారు.

# స్వామివారి సేవలో విదేశీయులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : సోమవారం శ్రీ స్వామి వారిని భారత విదేశాంగ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న ట్రైనింగ్ ఆఫ్ మీడియా మేనేజ్మెంట్ కార్యక్రమునకునకు విచ్చేసిన 25 దేశములకు సంబందించిన 30 మంది ప్రతినిధుల బృందము శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి వెంకట్రావ్ ఐఏఎస్ కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యములో దర్శన, వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసినారు. శ్రీలంక, వియత్నం, థాయిలాండ్, ఈజీప్ట్, అర్మేనియా, కెన్య, ఘనా, జాంబియా, నమీబియా, లైబరియ, ఇరాక్, పాలస్తేనా, టాంజనియ, మారిషియస్, క్యూబా, నమిబియా, డోమినికన్, మొదలగు దేశముల నుండి ప్రతినిధులు విచ్చేసినారు.

# న్యూ ట్రెండ్ మెన్స్, కిడ్స్ వేర్ హ్యాండ్ స్పోర్ట్స్ బట్టల షాపు ప్రారంభం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ నాంపల్లి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ట్రెండ్ మెన్స్,కిడ్స్, స్పోర్ట్స్ వేర్ బట్టల షాపును సోమవారం పాస్టర్ మాచ్యూస్, ప్రోప్రైటర్ ఎం.దేవేందర్ తల్లిదండ్రులు మద్దిమడుగు సంజీవ-బంగారమ్మలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యూట్రెండ్ మెన్స్, కిడ్స్, స్పోర్ట్స్ వేర్ ప్రొప్రైటర్ ఎం. దేవేందర్ మాట్లాడుతూ మా వద్ద యూత్, కిడ్స్, స్పోర్ట్సుకు సంబంధించిన అన్ని రకాల బ్రాండెడ్ జీన్స్, టీషర్ట్స్, షర్ట్స్, ఫార్మల్ పాంట్స్ సరసమైన ధరలకు లభిస్తాయని, గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మా బట్టల షాపును మండలంలోని పరిసర ప్రాంతాల ప్రజలు సందర్శించి మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి పెద్దులు, ముడుసు పెద్ద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పులిహోర పంపిణీ

## కసిరబోయిన లింగయ్య యాదవ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చిన ప్రజలకు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షుడు, మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త, అరూరు యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించి, ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చిన ప్రజలకు పులిహోర పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

# కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వరం లాంటిది

**– రాష్ట్రంలో 25లక్షల మంది కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచడం పట్ల హర్షం**

**– ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్**



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం వరంలాంటిదని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు.సోమవారం స్థానిక ఇందిరాభవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఐఎన్‌టియూసి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 25 లక్షల మంది భవన, ఇతర నిర్మాణరంగాల్లో సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికుల కొరకు పెంచిన ఎక్స్‌గ్రేషియా పట్ల హర్షం వ్యక్తం చేశారు.దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనంత భవన కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్ర మార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్మికశాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామిలు ఇతర మంత్రివర్గశాఖలతో కలిసి కార్మికుల పట్ల తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. బిల్డింగ్ వర్కర్స్ కోసం 2011 సంవత్సరంలో కాంగ్రె స్ ప్రభుత్వం వెల్ఫేర్‌బోర్డును ప్రారంభించిందని, ఆనాడు కార్మికులకు యాక్సిడెంట్ ఎక్స్‌గ్రేషియా రూ.2లక్షలు, సహజ మరణానికి రూ.60వేలు ఉండగాచ ఇటీవల మంత్రి వర్గంలో అట్టి ఎక్స్‌గ్రేషియాను రూ.6 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం, లక్షా 30 వేల నుండి 2లక్షలకు పెంచడట హర్షించదగ్గ విషయమన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న 30 వేల మంది కార్మికులకు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించుట, కార్మికులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్ జాప్యం లేకుండా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ఐఎన్‌టియూసి అనుబంధ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రాజీవ్‌గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అనేక కంపెనీలలో ఐఎన్‌టియూసి గుర్తింపు ఎన్నికల్లో కుక్కడం విశాఖ విబోర్డు కంపెనీలో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో విజయం పొందిన కార్మికులు యూనియర్ గౌరవ అధ్యక్షులు నాగన్నగౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, నియోజకవర్గ ఐఎన్‌టియూసి అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్, బ్లాక్ ఐఎన్‌టియూసి అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, సలిగంటి జానయ్య, చింతకాయల రాము, కందుల వెంకన్న, శీలం వీరయ్య, నూకపంగు నాగయ్య, సోమవెంకన్న, పోలగాని శ్రీనివాస్, కందుల శ్రీను, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, విక్రమ్, అఫ్జల్, సంజీవరెడ్డి,భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు సేవాధృక్పథాన్ని అలవర్చుకోవాలి

హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ః ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్‌ఐ మోహన్‌బాబు అన్నారు. సోమవారం యాతవాకిళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు జక్కుల గురవయ్యసంధ్యారాణిల కుమారుడు యాక్షిత్‌నాథ్ జన్మదినం సందర్భంగా స్థానిక జీప్సీ అనాథశ్రమంలో అనాథ పిల్లలకు టిఫిన్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్, మిఠాయిలు, అల్పాహారం,పండ్లు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఎస్‌ఐ మోహన్‌బాబు మాట్లాడుతూ గతంలో అనాథ పిల్లలకు, ఆశ్రమాలకు చేయూతనందించినట్లు తెలిపారు. అనాథ పిల్లలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఎస్‌ఐ మోహన్‌బాబును గురవయ్యసంధ్యారాణి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనాథ ఆశ్రమ నిర్వాహకులు,అనాథ పిల్లలు పాల్గొన్నారు.



# కామ్రేడ్ లక్ష్మక్క ఆశయాలను కొనసాగిస్తాం

గరిడేపల్లి,మేజర్ న్యూస్ః కామ్రేడ్ పారలి లక్ష్మక్క ఆశయాలను కొనగిస్తామని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్ర సీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండారి డేవిడ్‌కుమార్ అన్నారు.సోమవారం మండలంలోని రంగాపురంలో ప్రగతిశీల మహిళా సంఘం సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ గ్రామ నాయకురాలు కామ్రేడ్ పారలి లక్ష్మక్క అకాల మృతి చెందడం జరిగింది.కాగా డేవిడ్‌కుమార్ ఆమె అంత్యక్రియల్లో పాల్గొని మాట్లాడారు. లక్ష్మక్క మృతి పార్టీకి,మహిళా సంఘానికి తీరనిలోటు అన్నారు. పార్టీ,మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన ప్రతి పిలుపులో చురుకైన పాత్ర పోషించేది అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస విడిచేంత వరకు పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో మేకల రాజేశ్వరీ, కంచర్ల నర్సక్క, పోటు లక్ష్మయ్య, గంట నాగయ్య, కామల్ల నవీన్, పోటు దుర్గారావు, వెంకటేశ్వరరావు, ఉదయగిరి, ఉమేష్, కోనుకుంట్ల సైదులు, గండు నాగేశ్వరరావు, భరత్ , చిన్న కోటయ్య, సుశీల, నాగేశ్వరరావు, చింతమల్ల అంజయ్య, సాంబయ్య, వెంకటి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఎస్టీయూ మండల యూనియన్ సభ్యుల ఎన్నిక

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) మండల యూనియన్‌ను సోమవారం ఎన్నుకున్నారు.ఎస్టీయూ మండల అధ్యక్షులుగా మీసాల నరసింహా రావు, ప్రధాన కార్యదర్శిగా గౌర్ర నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా గుండు సతీష్, మరికొండిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ మండల కమిటీగా ఎన్నికైన సభ్యులకు ఎస్టీయూ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి చేసిన విత్తనాలతో అధిక దిగుబడి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి వస్తుందని కంపాసాగర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి. శ్రీధర్ అన్నారు. సోమవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో వరిపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పత్తి ప్రోత్సహించేందుకు కార్యక్రమాన్ని చేపట్టారు. వరిలో చీడపీడల నివారణకు చర్యలు తీసుకోవాలని, బెరుకులను తీసి విత్తన అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. వరిలో ఆకుమచ్చ తెగులుకు సాఫ్ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి, సుడిదోమ ప్రారంభదశలో నివారణకు పైమెట్రో జాయిన్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి, అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు. పోషకాల లోపం లేకుండా న్యూట్రియన్స్‌ను పిచికారి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జావేద్, ఏఈవో అన్వేష్, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్నవారికి సిఎం సహాయనిధి నుండి వైద్యఖర్చుల నిమిత్తం అన్నివర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేస్తూ అండగా నిలుస్తున్న ఘనత రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికే దక్కుతుందని టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజులు అన్నారు. సోమవారం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ సహకారంతో కోల శ్రీనివాస్‌గౌడ్‌కు మంజూరైన రూ.37,500ల సిఎం సహాయనిధి చెక్కును వారు శ్రీనివాస్‌గౌడ్‌కు అందచేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య, మట్టయ్య, నందిగామ సైదులు,బొడ్డు గోవిందరావు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ అవకతవకల పై చర్యలు తీసుకోవాలి

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడ గ్రామ పంచాయితీ ఆదాయంలో అవకతవకలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకుడు వాడపల్లి నవీన్ డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గ్రామపంచాయితీకి వచ్చే ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తూ చేయని పనులకు చేసినట్లుగా ఎంబిలు తయారు చేసి ప్రజాధనాని దుర్వినియోగం చేసిన అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా అధికారి డిపిఓ తక్షణ ఎంక్వైరీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



తుంగతుర్తి మేజర్ న్యూస్ : పోలేపాక సోమలక్ష్మి (భర్త పోలేపాక మురళి) ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి పోలేపాక సోమలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏకైక కూతురు అయిన పోలేపాక నందిని పేరు మీద పోస్టాఫీస్ నందు 10500 రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు పెండెం రామ్మూర్తి, తుంగతుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గంగరాజు, తుంగతుర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మల్లయ్య (కండక్టర్), బొంకూరి సుదర్శన్ డైరెక్టర్, నాగయ్య, రవి, కొండ నాగేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల శ్రీను, తుంగతుర్తి కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ రంజిత్, అశోక్, నవీన్, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు మేరుగు సత్యనారాయణ కుటుంబానికి చందన పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారి రామేశ్వరి-గోవర్ధన్ దంపతులచే రూ॥ 5000 ఆర్థిక సహాయం సోమవారం అందిచారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. మగ్గంపై వస్త్రాలు నేచే ఆయన గత 2 సం॥రాల నుంచి పక్షవాతంతో మంచానికి పరిమితం అయ్యారు. అతని భార్య వరమ్మ ఇటీవల కోతి దాడిలో మోరిలో పడి కాలు విరింగిందని అన్నారు. వాళ్ళ కటుంబానికి ఆసరగా ఉంటామని భరోసా నిచ్చారు.

# ప్రకృతిని పూజించే పండుగ

## - మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రధానోపాద్యాయులు బి.మహేందర్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థినిలు రంగురంగు పూలు సేకరించి బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ జీ.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుతూ బావితరాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు బి మహేందర్ రెడ్డి, అద్యపక బృందం విద్యార్థులు పాల్గోన్నారు.

# తక్షణమే చేనేత రుణమాఫీ అమలు చేయాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని చేనేత జన సమఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేనేత రుణమాఫీ అమలు చేయాలని స్థానిక తహశీల్దార్ వీరాబాయికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా చేనేత జన సమఖ్య జిల్లా శాఖ నాయకులు కర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ.. పట్టు, నూలు ధరలు విపరీతంగా పెరిగి గిట్టుబాటులేక ప్రభుత్వ సహకారంలేక, చేనేత వృత్తిని నమ్ముకున్న వాళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 14నెలల క్రితం చేనేత రుణమాఫీ ప్రకటించి ఇప్పటి వరకు రుణమాఫీ అమలు చేయకపోవడం వల్ల బ్యాంకు 3నెలలకు లక్ష పైన ఉన్న రుణాలను కట్టి మిగితా రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తానని చేప్పి చేయకపోవడం వల్ల చేనేత కార్మికులు అప్పులు తె చ్చి రుణ మాఫీ చేసిన చేనేతలు ఇప్పటికే జిల్లాలో ఇద్దరు చేనేత కార్మికులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి చేనేత రుణమాఫీ అమలు చేసి ఆత్మహత్యలను ఆపాలని, లేని పక్షాణ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తహశీల్దారుని కోరారు. కార్యక్రమంలో సంఘమహేశ్వర్, అప్పం చంద్రశేఖర్, వనం వైకుంఠం, జి రమేష్ పాల్గోన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులుగా సంకేపల్లి విఠల్‌రెడ్డి, కార్యదర్శిగా బన్వరి నర్సయ్య, కోశాధికారిగా చిత్తలూరి పుల్లయ్య, అసోషియేట్ అధ్యక్షులుగా చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా సంకేపల్లి సత్తిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఉప్పల పద్మమ్మ, జాయింట్ సెక్రటరీగా కూటికంటి కొమిరెల్లి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కున్సోతు రాములు, పబ్లిసిటీ సెక్రటరీగా కేసిడి రామిరెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా కందుకూరి కృష్ణమాచారి, విశాఖ విద్యాసాగర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో 2025-28 కాలానికి కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా ఎన్నికల అధికారి నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి సమక్షంలో జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు విఠల్‌రెడ్డి, నర్సయ్య మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు మండలశాఖ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సామాజిక సేవా కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, చిన్న చిన్న టూర్లు, వనభోజనాలు, సామూహిక జన్మదినాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఫ్లైఓవర్ వేస్తే ఆత్మహత్య చేసుకుంటాం

## పెట్రోల్ బాటిల్‌తో నిరసన

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి చౌరస్తాలో ఫ్లై ఓవర్ వేస్తే ఆత్మహత్య చేసుకుంటామని తిరుమలగిరి మండల వ్యాపారస్తులు, ఇంటి యజమానులు, చిరు వ్యాపారులు హెచ్చరించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం ఆపాలంటూ పెట్రోల్ బాటిళ్లతో వాహనాలకు అడ్డంగా నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపై జీవనాధారం పొందుతున్న మాకు ఫ్లై ఓవర్ వేసి మాకు జీవన ఉపాధి లేకుండా చేయవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. చౌరస్తా మీదుగా ఫ్లై ఓవర్ కాకుండా ఔటర్ రోడ్డు వేసుకోవాలని సూచించారు. ఎంతోమంది పైసా పైసా కూడ పెట్టుకోని ఇల్లులు నిర్మించుకోని వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న మమ్ములను ఫ్లై ఓవర్ వేసి ఉపాధి లేకుండా చేయాలని చూస్తే ఉవ్వెత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రాణాలైన అర్పిస్తాం ఫ్లై ఓవర్‌ను అడ్డుకుంటామని నినాదాలు చేశారు. రోడ్డు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న తిరిగి ఫ్లై ఓవర్ నిర్మాణం చేయడానికి మరమ్మత్తులు చేస్తున్నారని వెంటనే నిర్మాణ పనులు ఆపేయాలని డిమాండ్ చేశారు. తిరుమలగిరి పట్టణం వ్యాపారా కేంద్రంగా ఎదుగుతున్న తరునంలో ఫ్లై ఓవర్ వేసి వ్యాపారాల అభివృద్ధికి అడ్డుగోడల నిలిచేలా దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేంద్ర రాష్ట ప్రభుత్వాలు తిరుమలగిరి చౌరస్తాలో ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ నాయకులు చొరవ తీసుకొని ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ఆపివేసే దిశగా కృషి చేయాలని వేడుకున్నారు. లేని పక్షంలో తిరుమలగిరి మండల ప్రజలు, వ్యాపారస్తులు ,ఇంటి యజమానులు, కుల సంఘాల నాయకులు,





సూర్య


### వీధి కుక్కల బెడద నివారించాలని

# కార్యదర్శికి వినతిపత్రం అందజేత







### - చర్యలు తీసుకుంటామని పంచాయతీ హామీ

ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గ్రామంలోని వీధులలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లల పై, వృద్ధుల పై అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచిన ఘటనలు ఇప్పటికే చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా ప్రజలు రాత్రిపూట మాత్రమే కాదు, పగటి వేళల్లో కూడా బయటకు రావడానికి భయపడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ భద్రతను పెంపొందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజున గ్రామస్తులు కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి పానుగంటి ప్రత్యూషకు వినతి పత్రం అందజేశారు. కుక్కల దాడుల వల్ల పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు కూడా భయపడుతున్నారని, పశువులపై దాడులు జరగడంతో రైతులు నష్టపోతున్నారని వారు తెలిపారు."వీధి కుక్కలను నియంత్రించి, సంతాన నిరోధక కార్యక్రమాలు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష మాట్లాడుతూ గ్రామంలో కుక్కల సమస్యపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బీజని ఐలయ్య, మైల లక్ష్మయ్య, భీమగాని నరసింహులు, నల్లమాస కృష్ణ, కొండ చంద్రారెడ్డి, గంగదారి సుధీర్ కుమార్, నల్లమాస రమేష్, గ్యార సురేష్, చింతకాయల నాగేష్, బీజని సురేష్, దంతూరి హరికృష్ణ పాల్గొన్నారు.

# గురుకులాల క్యాటరింగ్ బిల్లులు చెల్లించకపోతే సేవలను నిలిపివేస్తాం

### - క్యాటరింగ్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్

### - క్యాటరింగ్ బిల్లులు రాక నిర్వేదంలో ఏజెన్సీ నిర్వాహకులు

### - ప్రభుత్వం తక్షణమే దసరా పండుగకి బిల్లులు చెల్లించాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : గురుకుల పాఠశాలలకు క్యాటరింగ్ సేవలు అందిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోతే సేవలను నిలిపివేస్తాం అని క్యాటరింగ్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయంలో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామన్నారు. అయిన గాని ప్రభుత్వం క్యాటరింగ్ బిల్లులు గత ఆరు నెలలుగా నుంచి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు. 2024-2025 విద్యా సంవత్సరం సంబంధించిన అప్పటి రేట్లకు అనుగుణంగా టెండర్లు దక్కించుకున్నామన్నారు. గత ఆగస్టు నెలలో కామన్ టైం టేబుల్ తీసుకొచ్చి విద్యార్థులకు ఉదయం ఏడు గంటలకే టిఫిన్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనీ తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అనుగుణంగా క్యాటరింగ్ నిర్వాహకులం అందరం తెల్లవారుజామున మూడు గంటలకే ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నవంబర్లో విద్యార్థులకు 40% డైట్ చార్జీలు మాత్రం పెంచడంతో దానికి అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లకు మాత్రం అదనపు చార్జీలు పెంచక పోవడంతో నానా అవస్థలకు గురవుతున్నామని వాపోయారు. ఇలాగే మరి కొంతకాలం క్యాటరింగ్ వాళ్ళని ఇబ్బందులకు గురి చేస్తే ఆత్మహత్యలు తప్పవని స్పష్టం చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంకు ప్రతి విద్యార్థికి 12 రూపాయలు మినిమం చార్జీలు కేటరింగ్ వాళ్లకు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దసరా సెలవులు తర్వాత స్కూల్ రీఓపెనింగ్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా క్యాటరింగ్ వాళ్లంతా బంద్ చేస్తామని తేల్చిచెప్పారు.



## సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హైదరాబాద్ మంచిరేవులలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే తన వంతు సహాయంగా 30లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రుద్రవెల్లి-జూలూరు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# పోరాటాలతోనే సమాజం మార్పు

### కన్నెకంటి రంగయ్య ధన్యజీవి సంస్మరణ సభలో జూలకంటి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పోరాటాలతోనే సమాజం మార్పు జరుగుతుందని, ఆ పోరాటాలు సాగించే కమ్యూనిస్టు పార్టీలకే భవిష్యత్తు ఉందని, ఆ పార్టీలో సమాజానికి ప్రత్యామ్యామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాదిగిరి పల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా రంగయ్య చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య చేసిన పోరాటాలు త్యాగాలను నేటి కార్యకర్తలు గుర్తుచేసుకొని భవిష్యత్తు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. పేదరికంలో పుట్టినప్పటికీ చిన్నాటి నుండి చనిపోయేంతవరకు ఎర్రజెండా నీడలో అనేక ఉద్యమాలు పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఆదర్శమైన కమ్యూనిస్టుగా రంగయ్య నిలిచారని చెప్పారు. గ్రామ పంచాయతీ తొలి సర్పంచిగా, మండల తొలి ఎంపీపీగా అనేక సేవలు అందించారన్నారు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి రవి నాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరుశురాములు, వినోద్ నాయక్, వాడపల్లి రమేష్ నాయకులు గోవర్ధనా, అరుణ, శాఖ కార్యదర్శి కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అవాస్తవం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఇటీవల సంగెం గ్రామంలో ధాన్య లక్ష్మీ రైస్ ఇండస్ట్రీస్ లో వలిగొండ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలు అవాస్తవమని ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంగెంలో వలిగొండ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు చేసిన ధాన్యం కుంభకోణంలో సంబంధం ఉన్న వారిపై అధికారులు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నారని, ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పని కల్పించుకొని ఆ గ్రామానికి చెందిన రైస్ మిల్లు యజమానిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అండదండలతో తప్పించుకున్నారని ఆరోపించడం సరైందికాదని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎంతటి వారైనా తప్పుచేస్తే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని, ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, గరిసె రవి, బత్తిని లింగయ్య వంగాల అశోక్ గౌడ్, బత్తిని సహదేవ్ ఉద్దగిరి భాస్కర్, గంగాపురం దైవ ధీనం, తుమ్మల శ్రీనివాస్, రేగు శ్రీనివాస్, చిలుగూరి సత్తిరెడ్డి, జక్క జంగారెడ్డి, యాదగిరి కొండూరు సాయి శనిగారపు పాండు, ప్రవీణ్, నర్సింహా పాల్గొన్నారు.

